క్లుప్తంగా

కండలేరులో 9.887 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం 9.887 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 600 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి గడప గడపకు..

రాపూరు: సోమవారం నుంచి బుధవారం వరకు రాపూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని పేర్కొన్నారు.

ప్రతి ప్రాణిని రక్షించాలి


మాట్లాడుతున్న అధికారి

దొరవారిసత్రం: ప్రకృతిలోని ప్రతి ప్రాణిని రక్షించాలని వన్యప్రాణి విభాగం అధికారులు తెలిపారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో ఆదివారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓ తిరుపతయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏబీఓ హరిగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధులు

చిల్లకూరు: కేంద్ర ప్రభుత్వం నుంచి అందే 15వ ఆర్థిక సంఘం నిధులు 2023–24 ఏడాదికి సంబంధించి తొలివిడతగా మండలంలోని 30 పంచాయతీలకు అందాయి. ఆయా పంచాయతీల ఖాతాలో ఆర్థిక సంఘం నిధులు జమ కావడంతో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ఈ నిధులను వినియోగించుకునే వీలుంది. నిధుల విడుదలపై సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీల ఖాతాలో ఉన్న నిధులను ఆయా పనులకు ఖర్చు చేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది.

అమ్మవారికి బంగారు కమ్మలు


ఏఓకు బుట్టకమ్మలు అందజేస్తున్న దాత

సూళ్లూరుపేట రూరల్: చెంగాళమ్మకు నాయుడుపేట ప్రాంతానికి చెందిన ఎస్.సురేంద్ర బాబు ఏడు గ్రాముల బుట్ట కమ్మలను బహూకరించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి, సహాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లుకు ఆదివారం అందజేశారు. అలాగే నాయుడుపేట ప్రాంతానికే చెందిన లింగారెడ్డి ప్రకాష్‌రెడ్డి అనే దాత రూ.లక్షను చెక్కు రూపంలో విరాళంగా అందజేశారని ఏఓ తెలిపారు. వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

క్రికెట్ విజేత కోస్టల్ లెవెన్స్ జట్టు


విజేత జట్టుకు ట్రోఫీని ఇస్తున్న హెచ్ఎం

చిల్లకూరు: ఏరూరు గ్రామంలోని శివగణేష్ క్రీడా మైదానంలో ఆదివారం జరిగిన మండల స్థాయి సీనియర్స్ క్రికెట్ పోటీ ఫైనల్స్‌లో కోస్టల్ లెవెన్స్ జట్టు విజేతగా నిలిచింది. గత వారం రెండు రోజుల పాటు పోటీలు నిర్వహించారు. ఫైనల్స్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఫైనల్స్‌లో హిల్స్ లెవెన్స్, కోస్టల్ లెవెన్స్ పోటీ పడగా కోస్టల్ లెవెన్స్ జట్టు విజయం సాధించింది. చింతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శివసుబ్రహ్మణ్యం చేతులమీదుగా విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. నిర్వాహకులు రఘుబాబు, మోహన్, మధు, ఫైనల్స్‌లో తలపడిన జట్టు కెప్టెన్‌లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

గూడూరురూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఆదివారం రాత్రి రెడ్డిగుంట గ్రామంలో సిబ్బందితో కలిసి పోలీసులు దాడులు నిర్వహించారని, చెంచయ్య నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్ తెలిపారు.

నేడు బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ

సైదాపురం: మండలంలోని చాగణం ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు సోమవారం సైదాపురం మండలానికి చెందిన బూత్ కమిటీ సభ్యులతో మేము సిద్ధం..మాబూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

నాయుడుపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక


వెంకటగిరిలో మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ


నేలపట్టులో జిల్లా మలేరియా అధికారి రూప్‌కుమార్


డీవీ సత్రంలో..


చిల్లకూరులో..


గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ విజయవంతంగా నిర్వహించింది. ఉదయం 7 గంటల నుంచే వైద్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పోలియో చుక్కలు వేసే ప్రక్రియను ప్రారంభించారు. 0–5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మిగిలిన పిల్లలకు వైద్య సిబ్బంది సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు.


గూడూరు: పోలియో చుక్కలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ మస్తానమ్మ


నాయుడుపేట: చుక్కలు వేస్తున్న మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి


రాపూరులో..


డక్కిలిలో..


ఓజిలిలో..


కలువాయిలో..

గూడూరురూరల్: గూడూరు పరిధిలో 96 శాతం పల్స్‌పోలియో పూర్తి చేసినట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ మస్తానమ్మ తెలిపారు. నరసింగారావుపేటలోని 21వ సచివాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ కోడూరు కల్పలత చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పట్టణంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మస్తానమ్మ, మున్సిపల్ కమిషనర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

రాపూరులో..

రాపూరు: మండలంలో 4,579 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యులు ప్రమీల రాజకుమారి, సుదర్శనమ్మ, సూర్యధర్మేంద్ర తెలిపారు. మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి సోమ, మంగళవారాల్లో పోలియో చుక్కలు వేస్తామన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: అత్తివరం, వజ్జవారిపాళెం, పెదపరియ, ఓజిలి గ్రామాల్లోని ఆరోగ్యకేంద్రాల పరిధిలో వైద్య సిబ్బంది చిన్నారులకు 90 శాతంపైగా పోలియో చుక్కలు వేశారు. ఓజిలిలో ఎంపీడీఓ శ్రీనివాసులు పల్స్‌పోలియోను పర్యవేక్షించారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: డీవీ సత్రం, నేలపట్టు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాలను జిల్లా మలేరియా ఆఫీసర్ రూప్‌కుమార్, ఎంపీహెచ్‌ఈఓ పెంచలరెడ్డి తనిఖీ చేశారు. డీవీ సత్రం పీహెచ్‌సీ పరిధిలో 96.4శాతం వేసినట్లు వైద్యాధికారి చైతన్య, తొగరాముడి పీహెచ్‌సీ పరిధిలో 97శాతం వేసినట్లు డాక్టర్ నవీన తెలిపారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: చిల్లకూరు పీహెచ్‌సీ పరిధిలో 1,891 మందికి, చింతవరం పీహెచ్‌సీ పరిధిలో 1,892 మందికి, వల్లిపేడు పీహెచ్‌సీ పరిధిలో 2,321 మందికి, వరగలి పీహెచ్‌సీ పరిధిలో 1,166 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యులు అరాఫత్, పాల్‌జాన్సన్, ప్రసన్నరాణి, కల్యాణ్, గీతామణి తెలిపారు. చిల్లకూరు ప్రధాన పాఠశాలలో ఎంపీడీఓ భానుమూర్తిరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

సైదాపురంలో..

సైదాపురం: సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2,395 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని మండల వైద్యాధికారి జనార్దన్‌రావు తెలిపారు. 98 శాతం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. మిగిలిన చిన్నారులకు సోమ, మంగళవారం వేస్తామని ఆయన తెలిపారు.

డక్కిలిలో ..

డక్కిలి: మండలంలో 4,375 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి బిందు ప్రియాంక తెలిపారు. వెంకటగిరి ఐసీడీఎస్ సీడీపీఓ శంషాద్‌బేగం పోలియో చుక్కలు వేశారు. సీహెచ్ఓ శశికళ, డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్: మండలంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీడీఓ చంద్రమౌళి పరిశీలించారు. కేసీఎం గుంట పల్స్‌పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: మండలం, అర్బన్ పరిధిలో 9,280 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ప్రభుత్వ వైద్యులు బి.వికాశ్, జి.శంకరయ్య వెల్లడించారు. పట్టణ పరిధిలోని కేంద్రాలను ప్రభుత్వ వైద్యులు సుబ్బారావు, మోనికా పర్యవేక్షించారు. పూడేరు రూరల్ హెల్త్ సెంటర్‌లో ఎంపీపీ ధనలక్ష్మి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

నాయుడుపేటటౌన్: మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పట్టణంలోని కేంద్రాలను పరిశీలించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అగ్రహారపేట వీధిలోని పల్స్‌పోలియో కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలో 97 శాతం పోలియో చుక్కలు నమోదైనట్లు మండల వైద్యాధికారి ఎం రమాకుమారి, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ షేక్ అన్వర్‌బాషా తెలిపారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్: పట్టణంలోని 24వ వార్డు సాలి వీధిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ ప్రారంభించారు. వైద్యులు శేషమ్మ, కిరణ్, భాస్కర్, శ్రీనివాసులు, వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

వాకాడులో..

వాకాడు: మండల వ్యాప్తంగా 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు పూర్తి చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.


సైదాపురంలో..


సూళ్లూరుపేటలో..


గూడూరులో కోడూరు కల్పలత


పూడేరులో..


బాలిరెడ్డిపాళెంలో..

సైనికుల్లా పనిచేద్దాం

- మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


కిట్లను అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


హాజరైన నేతలు, బూత్ కమిటీ సభ్యులు

వెంకటగిరి(సైదాపురం): కలిసికట్టుగా అందరం సైనికుల్లా పనిచేద్దాం.. మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌జేఆర్ భవనంలో వెంకటగిరి మున్సిపాలిటీ, వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ సభ్యులతో మేము సిద్ధం..మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు ఎన్నికలకు సంబంధించి శిక్షణ కార్యక్రమంతో పాటు పార్టీ నిర్ణయించిన పలు కార్యక్రమాలపై వారికి దిశానిర్దేశం చేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ 50 రోజుల్లో ఎన్నికలు సమీపిస్తాయని ప్రతి బూత్ కమిటీ సభ్యుడు కష్టపడి పని చేయాలని కోరారు. ఏడాదిలోనే వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధి ఏమిటనే విషయాన్ని ప్రజలు చూసేలా అభివృద్ధి చేశానన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత పటిష్టమైన వ్యవస్థ మనకుందని, సమష్టిగా పనిచేస్తే మళ్లీ సునాయాసంగా అధికారంలోకి రావడం తథ్యమన్నారు. జగనన్నను రెండోసారి కూడా సీఎంగా చేసుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పులిప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు బాలయ్య, ఉమా మహేశ్వరి, విప్ లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు నేత చిట్టేటి హరిక్రిష్ణ పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి


ఎన్నికలకు సిద్ధం అంటున్న కిలివేటి, నేతలు


హాజరైన బూత్ కమిటీ సభ్యులు

సూళ్లూరుపేట రూరల్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలుపించుకుని మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతిఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌కేఎస్ కల్యాణ మండపంలో నియోజవర్గస్థాయిలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం అనే కార్యక్రమం బూత్ లెవల్ కమిటీసభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బూత్ లెవల్ కమిటీ సభ్యులకు ఉందన్నారు. ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ ఫలాలను తెలియజేయాలని సూచించారు. చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని ఇప్పుడు ఆయనకు తోడు పవన్ కల్యాణ్ చేరారని విమర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వాహణ, ఓటర్ల జాబితాపై అవగాహన కలిగి 60శాతంపైన ఓటర్లపై పట్టు సాధించాలని ఆయన సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో సూళ్లూరుపేట నియోజవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో చెంగాళమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, ఎంపీపీలు రఘు, ధనలక్ష్మి, నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక, సూళ్లూరుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, పొలూరు పద్మ, జేసీఎస్ కన్వీనర్లు దేవేంద్రరెడ్డి, చదలవాడ కుమార్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు అండ


చెక్కును అందజేస్తున్న మేరిగ మురళీధర్

గూడూరురూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతోమందికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేసి ఊరట కలిగిస్తున్నారని ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ తెలిపారు. చెన్నూరు గ్రామానికి చెందిన తాళ్లపాక గీతకు అనారోగ్య సమస్యలు ఉండడంతో ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఇందుకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో సీఎం సహాయ నిధి నుంచి రూ 1.50 లక్ష నిధులను చెక్కు రూపంలో పంపారు. దీనిని ఆదివారం సనత్‌నగర్‌లో ఉన్న ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు మల్లు విజయకుమార్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణరెడ్డి, ఇందుకూరు జనార్ధనరెడ్డి, కస్తూరరెడ్డి, రాజీవ్‌రాం రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరుకెళ్లి పింఛన్ అందజేత


చిల్లకూరు: క్రిష్ణయ్యకు పింఛన్ ఇస్తున్న రాజా

చిల్లకూరు: మండలంలోని వల్లిపేడుకు చెందిన నిండలి క్రిష్ణయ్య అనారోగ్యానికి గురై నెల్లూరులోని వారి బంధువుల ఇంట్లో చికిత్స పొందుతున్నాడు. పంచాయతీ కార్యదర్శి రాజా అక్కడికి వెళ్లి ఆయనకు పింఛన్ అందజేశారు.

మంచి నేతను కోల్పోయాం


భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్

వాకాడు: మండలంలోని తీర ప్రాంత గ్రామాలలో మంచి పట్టున్న నాయకుడిని కోల్పోయామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రావిగుంటపాళెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, సర్పంచ్ దేవారెడ్డి సురేంద్రరెడ్డి శనివారం మృతిచెందడంతో ఆదివారం రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కొడవలూరు దామోదర్ రెడ్డి, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, దువ్వూరు అజిత్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

వాస్తవాలను సోషల్ మీడియా తెలియజేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్


హాజరైన సోషల్ మీడియా ప్రతినిధులు

- ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరురూరల్: టీడీపీ, జనసేనలు అభూతకల్పనలతో వాస్తవాలను మరుగునపెట్టి సోషల్ మీడియాలో ఊదరగొడుతున్నారని దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేలా వాస్తవాలను ప్రజలకు తెలియజేసేలా సోషల్ మీడియా పనిచేయాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ సూచించారు. సనత్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం గూడూరు నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు వాస్తవాలను వక్రీకరించి సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారని, దీనిని తిప్పికొట్టే విధంగా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా పనిచేయాలన్నారు. కుల, మత, ప్రాంతం అనే బేధం లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా అందించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లి జగనన్న విజయానికి బాటలు వేయాలని అన్నారు. గతంలో పార్టీలో గెలిచి తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన వ్యక్తి నేడు మరోసారి ఓటు అడిగేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని వారు చేసిన మోసం కుట్రలను వెలికి తీసి సోషల్ మీడియా వేదికగా బహిర్గతం చేయాలని సూచించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. పట్టణ, చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరరెడ్డి, జనార్ధనరెడ్డి, మొబీన్‌బాషా, సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ విష్ణువర్ధనరెడ్డి, గూడూరు నియోజకవర్గ కన్వీనర్ రుద్రరాజు శ్రీనివాసులరాజు, కో కన్వీనర్‌లు రుదీప్‌రెడ్డి, ఈదూరు ప్రసాద్, విజయ్, సోషల్ మీడియా కన్వీనర్లు ప్రతాప్‌రెడ్డి, వినోద్‌యాదవ్, మణికంఠ, లోకేష్‌రెడ్డి, సాయికిషోర్‌రెడ్డి, లోకకల్యాణరెడ్డి పాల్గొన్నారు.